TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 146 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.20.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కాంగ్రెస్‌లో కొలువుల జాతర..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్‌లో కొలువుల జాతరకు రంగం సిద్ధమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయతీ ఎన్నికల గెలుపు జోష్‌లో ఉన్న అధికార పార్టీ త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ పోరులో ప్రజలు తమకు అనుకూలంగా అత్యధిక పల్లెల్లో తీర్పునిచ్చిన నేపథ్యంలో ఇదే ఊపులో మిగతా స్థానిక సంస్థల ఎన్నికలను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి, అక్కడ కూడా పట్టు సాధించాలనే వ్యూహంతో ఉంది. ఈ క్రమంలో పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ, పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారికి తగు ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించింది. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా తట్టుకుని నిలబడ్డ వారిని గౌరవించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అలాంటి నాయకులకు తగు ప్రాధాన్యతనిచ్చి, పదవులనివ్వటం ద్వారా క్యాడర్‌లో జోష్ నింపాలని ఆయన నిర్ణయించారు.

తద్వారా పని చేసే వారికి కచ్చితంగా పదవులు వస్తాయనే సంకేతాలను బలంగా పంపాలంటూ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర సీనియర్లకు తాజాగా సూచించారు. ఇలాంటి సంకేతాలను గ్రామ స్థాయి వరకు పంపగలిగితే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి పని చేస్తారని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఇదే జరిగితే ఆ ఎన్నికల్లో కూడా పార్టీ పరంగా అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవచ్చంటూ మార్గదర్శనం చేసినట్టు సమాచారం. కార్పొరేషన్ పదవులు, వాటి భర్తీపై చర్చించేందుకు శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం ప్రత్యేక సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న కార్పొరేషన్ చైర్మెన్ల పోస్టుల జాబితాను, ఆశావహుల లిస్టును పీసీసీ చీఫ్.. సీఎంకు అందజేశారు. మొత్తం 56 కార్పొరేషన్ చైర్మెన్ల పోస్టులు ఖాళీగా ఉండగా.. వాటిలో 25 పోస్టులను భర్తీ చేయాలంటూ సీఎం ఈ సందర్భంగా సూచించినట్టు తెలిసింది. ఆశావహుల జాబితాలో కొన్ని పేర్లకు టిక్కు కొట్టిన ఆయన.. ఏయే కార్పొరేషన్లను ఎవరెవరికి కేటాయించాలనే దానిపై కూడా సూచనలు, సలహాలను ఇచ్చినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నింపాలనుకున్న 25 చైర్మెన్ పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలంటూ సీఎం సూచించారు. కాగా శనివారమే సంబంధిత ఉత్తర్వులను విడుదల చేద్దామనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైందని ఓ సీనియర్ నేత తెలిపారు. అయితే ముహూర్తం మంచిగా లేని కారణంగా శనివారం జీవోలు విడుదల చేయొద్దంటూ కొందరు కోరినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో శనివారం తర్వాత ఎప్పుడైనా ఎప్పుడైనా ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశముంది.

## పుస్తకాలు ఆలోచనలను మార్చేస్తాయి




హైదరాబాద్ అమృత్ తెలంగాణ: మనిషి ఆలోచనలను పుస్తకాలు పూర్తిగా మార్చేస్తాయనీ, అలాంటి పుస్తకాలు అందరికీ అందుబాటులోకి రావాలని రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆయన 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన తెలంగాణ సాహిత్య అకాడమీకి చెందిన త్రైమాసిక పత్రిక పునాసను, వచ్చే ఏడాది క్యాలెండర్‌ను, ప్రభాత భేరి కరపత్రాన్ని, యువతరం పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో పుస్తక ప్రదర్శనలు నిర్వహించేలా ప్రతి జిల్లాకు రూ.10 లక్షల చొప్పున రూ.3 కోట్లను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

అదేవిధంగా గ్రంథాలయాల కోసం రూ.కోటి విలువైన పుస్తకాలను కొనుగోలు చేయనున్నట్టు ప్రకటించారు. బుక్ ఫెయిర్ కార్యాలయం, బుక్ ఫెయిర్ నిర్వహణ కోసం శాశ్వత స్థలం కేటాయింపునకు సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్టు హామీ ఇచ్చారు. సామాజిక రుగ్మతలను పారదోలి, మంచి స్ఫూర్తినిచ్చే పుస్తకాలను ఎంపిక చేయాలని నిర్వాహకులకు సూచించారు. గతంలో పుస్తకాలు చదివే అలవాటు ఎక్కువగా ఉండటంతో నాటి తరంలో విలువలు, మంచి గుణగణాలు, ఆలోచనా విధానం కనిపించేవని గుర్తుచేశారు. నేటి తరానికి కూడా గొప్ప వ్యక్తుల పుస్తకాలు చదివే అలవాటు చేయాలని కోరారు. మనిషి తనను తాను సంస్కరించుకోవడంతో పాటు సమాజాన్ని సంస్కరించడమే విద్య అనీ, నేడు విద్య అంటే మార్కులు, ర్యాంకులు అన్నట్టుగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు వారి జనాభా 8 కోట్ల మందికి పైగా ఉంటే పత్రికల సర్క్యులేషన్స్ అన్ని కలిపి కూడా ఇప్పటికీ 30 నుంచి 40 లక్షలు మించడం లేదని తెలిపారు. సాంస్కృతిక విభాగం ద్వారా గ్రామాల్లో స్కిట్స్ ప్రదర్శనతో రుగ్మతలను పారదోలేందుకు ప్రయత్నిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

ప్రతి గ్రామ పంచాయతీలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరనున్నట్టు జూపల్లి వెల్లడించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రాయడం, చదవడం నేర్పించాలని ఆయన సూచించారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సలహాదారు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పుస్తకాన్ని చదవడమంటే చరిత్రలోకి ప్రయాణించడమేనని తెలిపారు. మనం కలవలేని మహనీయులతో సంభాషించే అద్భుత అవకాశాన్ని పుస్తకం ఇస్తుందని చెప్పారు. పశువుల కాపరిగా ఉన్న అందెశ్రీ పుస్తక పఠనంతోనే గొప్ప సాహితీవేత్తగా ఎదిగారని గుర్తుచేశారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ చాలా బాగుందనీ, అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని కొనియాడారు. నగరవాసులు కుటుంబ సమేతంగా సందర్శించి, బుక్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని కోదండరాం పిలుపునిచ్చారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సలహాదారు, సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రపంచాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి పుస్తక పఠనం ఉపయోగ పడుతుందని తెలిపారు.

ప్రభుత్వంలోని పెద్దలు ఇలాంటి ప్రదర్శలను ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ కోల్‌కతా తర్వాత అతి పెద్ద బుక్ ఫెయిర్ హైదరాబాద్‌లోనే జరుగుతోందని తెలిపారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ కాలానుగుణంగా పుస్తకం రూపం మారినా దానిలో సారం మారదని అన్నారు. ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన కోసం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు బాలోత్సవ్, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు, అనంతరం నాకు నచ్చిన పుస్తకం, నాకు స్ఫూర్తినిచ్చిన పుస్తకం పేరుతో ప్రముఖుల ప్రసంగాలుంటాయని తెలిపారు.

హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు మాట్లాడుతూ బుక్‌ఫెయిర్‌లో 13 రాష్ట్రాల నుంచి 368 స్టాల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. మరో 10 రాష్ట్రాల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపించినప్పటికీ అప్పటికే గడువు ముగిసిందని వెల్లడించారు. పుస్తక ప్రదర్శనలో అన్ని భాషల ప్రాతినిధ్యం ఉందని స్పష్టం చేశారు. 37వ బుక్ ఫెయిర్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిర్ కార్యాలయం, నిర్వహణకు శాశ్వతంగా స్థలం కేటాయిస్తామని ఇచ్చిన హామీ అమలయ్యేలా చొరవ తీసుకోవాలని మంత్రి జూపల్లికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, హైదరాబాద్ బుక్ సొసైటీ ప్రధాన ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, బి. శోభన్ బాబు, కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు కె. సూరిబాబు, పి. నారాయణ రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 41 మంది మావోయిస్టుల సరెండర్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:దండకారణ్యానికి చెందిన 41 మంది మావోయిస్టులు శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట ఆయుధాలతో సహా లొంగిపోయారు. తమ వద్ద ఉన్న 24 ఆయుధాలు, బుల్లెట్లు, మందుగుండు సామగ్రిని పోలీసులకు అప్పగించారు. అందులో ఒక ఎల్ ఎమ్‌జీ, 2 ఏకే 47లు, ఇతర ఆయుధాలున్నాయి. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులకు డీజీపీ తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేల చెక్కును అందజేశారు. అనంతరం డీజీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. దండకారణ్యంలోని మిగతా మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలో కలవాలని హితవు పలికారు. లేకుంటే ఎన్‌కౌంటర్‌లో చనిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. తమ ఎదుట లొంగిపోయిన వారిలో ఇద్దరు తెలంగాణ వాళ్లు, మిగతావాళ్లు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. వారిలో ఇద్దరు డివిజన్ కమిటీ సభ్యులు కాగా, మిగతా వాళ్లంతా మావోయిస్టు పార్టీ సభ్యులు, పీఎల్‌జీఏ, వివిధ కమిటీ సభ్యులున్నారని వివరించారు. తెలంగాణకు చెందిన వారిలో కామారెడ్డికి చెందిన రవి, మంచిర్యాలకు చెందిన ప్రభంజన్ ఉన్నారనీ, వారిద్దరూ మంచిర్యాల డివిజన్ కమిటీ సభ్యులని తెలిపారు. ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లాలనీ, కేంద్రం విధించిన గడువు అయిపోగానే పోలీసు గాలింపు చర్యలు ఆగిపోగానే తిరిగి కలుసుకుందామని మావోయిస్టు అగ్రనేతలు చెప్పారని లొంగిపోయినవారు తమకు చెప్పారని డీజీపీ వివరించారు. అలా చెప్పిన అగ్రనేతలు ఒక్కొక్కరు లొంగిపోవడం, కూంబింగ్ రోజురోజుకీ ఉధృతం అవుతుండటంతో లొంగిపోయామని మావోయిస్టులు తమకు చెప్పారన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు లొంగిపోయారనీ, అందులో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు, ఎనిమిది మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉన్నారని చెప్పారు. తెలంగాణను మావోయిస్టు రహిత ప్రాంతంగా చేయడానికి పూర్తి ప్రయత్నాలు చేస్తున్నామనీ, ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు, ఆ దిగువన వివిధ నాయకత్వ స్థానాల్లో 54 మంది మావోయిస్టులు ఉన్నారని వివరించారు. ప్రస్తుతం మావోయిస్టు రాష్ట్ర కమిటీలో కేవలం ఆరుగురు మాత్రమే తెలంగాణ వారు ఉండగా మిగతా వారు ఛత్తీస్‌గఢ్ ప్రాంతం వాళ్లని ఆయన తెలిపారు. వారంతా లొంగిపోవాలని పిలుపునిచ్చారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తాము చేస్తామని హామీనిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర కమిటీ సభ్యులైతే రూ.5 లక్షలు, డివిజన్ కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, సభ్యులకు లక్ష చొప్పున పారితోషికాన్ని అందజేస్తామని తెలిపారు.ఆయుధాలతో లొంగిపోయిన వారికి వాటి శక్తిని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.4 వేల వరకు కేంద్ర ప్రభుత్వం అదనంగా ఇస్తోందని చెప్పారు.

## సర్‌తో భారీగా ఓట్ల తొలగింపు




చెన్నై : అమృత్ తెలంగాణ: పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గోవా, పుదుచ్చేరి, లక్షద్వీప్‌తో సహా మూడు రాష్ట్రాలు , రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించిన కొన్ని రోజుల తర్వాత శుక్రవారం తమిళనాడు, గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. అయితే బీజేపీయేతర ప్రభుత్వాలను దెబ్బతీయటానికే సర్ ప్రక్రియను ఈసీఐ చేపట్టిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ మైనార్టీ వర్గాల ఓట్లను తొలగిస్తే.. వచ్చే ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ఓట్‌చోరీ జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ(సర్) ప్రక్రియ ద్వారా తమిళనాడు, గుజరాత్‌లో భారీగా ఓటర్లను తొలగించారు. తమిళనాడులో 97 లక్షలు, గుజరాత్‌లో 73.7 లక్షల ఓట్లకు కోత పెట్టారు.

ఈ మేరకు శుక్రవారం ఈసీఐ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. వలసలు, మరణం, నకిలీ నమోదు వంటి పలు కారణాలతో ఈ ఓట్లను తొలగించినట్టు అధికారులు తెలిపారు. తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారి అందించిన డేటా ప్రకారం తమిళనాడులో తొలగించిన 97 లక్షల ఓటర్లలో వలస వెళ్లిన 66.4 లక్షల మందిని ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. మరో 26.9 లక్షల మంది మరణించినట్టు గుర్తించారు. 3.98 లక్షల మంది ఓటర్లు పలు చోట్ల నమోదైనట్టు కనుగొన్నట్టు పేర్కొన్నారు. అదే విధంగా 5.43 కోట్ల మంది ఓటర్ల నుంచి గణన పత్రాలు సేకరించినట్టు తెలిపింది. ఇది రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 84.81 శాతానికి సమానం. డిసెంబర్ 19, 2025 నాటికి, ”6,41,14,587 మంది ఓటర్లలో 5,43,76,755 మంది ఓటర్లు తమ గణన పత్రాలను సమర్పించారు.

జనవరి 18 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు గడువు

తమిళనాడు, గుజరాత్ సీఈఓ కార్యాలయం సవరించిన జాబితాలో అర్హులైన ఓటర్లను చేర్చడానికి అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు గడువు జనవరి 18, 2026 వరకు ఉంటుందని తెలిపింది. అదే విధంగా ”అర్హులైన ఓటర్లు డిసెంబర్ 19, 2025 నుంచి జనవరి 18, 2026 లోగా ఓటర్ల జాబితాలో తిరిగి చేర్చవచ్చు,” అని పేర్కొంది.

గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితాలో సుమారు 73.7 లక్షల ఓట్లను తొలగించారు. గుజరాత్ ప్రధాన ఎన్నికల అధికారి అందించిన డేటా ప్రకారం, ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 18.07 లక్షల మంది ఓటర్లు మరణించినట్టు గుర్తించి..వాటిని తొలగించారు. 51.86 లక్షల మంది ఓటర్లు ”మకాం మార్చారు/గైర్హాజరు” అని గుర్తించి..ఆ పేర్లను తీసివేశారు. 3.81 లక్షల మంది ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకున్నట్టు గుర్తించారు.

## నేడు హైదరాబాద్‌లో క్రిస్మస్ వేడుకలకు రండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డిని మైనార్టీ శాఖ మంత్రి అజహరుద్దీన్, క్రిస్టియన్ మైనార్టీ నేతలు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలంటూ ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. క్రిస్టియన్ మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతతోపాటు వారి కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సీఎం ప్రకటిస్తారు. వారి సమస్యల గురించి తెలుసుకుంటారు. భవిష్యత్తులో చేపట్టబోయే చర్యల గురించి వివరిస్తారు.

## మొదటి స్థానం మాదే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చాలా జిల్లాల్లో బీఆర్ఎస్ మొదటి స్థానంలో నిలిచిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇతర పార్టీలకు ఐదు నుంచి పది శాతం సీట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. ఇప్పుడు కొన్ని జిల్లాల్లో 50 శాతం అధికారపార్టీ, మిగిలిన 50 శాతం బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారని చెప్పారు. ఈ ఫలితాలను చూస్తుంటే అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారు. అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడినా అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం గతంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యలేదని గుర్తు చేశారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి అన్ని ఉమ్మడి జిల్లాల్లో ప్రజా విజయోత్సవాలు పేరుతో ప్రచారం చేశారని వివరించారు. అయినా ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుంచి గాంధీ పేరును చెరిపేస్తే కాంగ్రెస్ మౌనంగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డిపై సీఎం సమీక్ష చెయ్యలేదని చెప్పారు. తెలంగాణ జలవనరులపై జరుగుతున్న కుట్రలపై ఈనెల 21న కేసీఆర్ సమాధానం చెప్తారని వివరిస్తారు. బీఆర్ఎస్ నేత జి దేవిప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తుంటే అభద్రత భావానికిలోనైనట్టుగా కనిపిస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులాంటివని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలిచిందని వివరించారు.

# అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్ట నివారణ

**ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు.**







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ)హొఅధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారం తో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కున్నామని వివరించారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇటీవలి ప్రతి మండలానికి ఒకటి చొప్పున అత్యవసర సమయాల్లో ఉపయోగపడే వస్తువులతో కూడిన కిట్ ను అందించామని చెప్పారు. మరింత విస్తృతంగా ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డిఆర్డీఓ రవీందర్, జిల్లా అగ్నిమాపక, విద్యుత్, రోడ్లు భవనాలు, వైద్య, పశు సంవర్ధక, మున్సిపల్, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ట్రాన్స్ పోర్ట్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ పోస్టర్ ను శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కాంటెస్ట్ లో ప్రతిభావంతులు అధిక సంఖ్యలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. బాహ్య ప్రపంచానికి తెలియని గమ్యస్థానాలను కనుగొనడము, ప్రకృతి వన్యప్రాణి, ఆర్ట్, కల్చర్, హెరిటేజ్, వాటర్ బదాస్, రూరల్ ఏరియాలోబస, ఆధ్యాత్మికత. సాహసం (అడ్వంచర్) వంటి అంశాలపై 3 ఫోటోలతో సమర్పించాలని అన్నారు. కనెక్టివిటీ, దూరము, రవాణా, గూగుల్ లొకేషన్, 100 పదాలతో ప్రదేశం, సందర్శించిన సమయం, బస, బడ్జెట్, సేఫ్టీ గురించి వివరణ ను 60 సెకన్ల వీడియోలో పొంద పరచాలని అన్నారు. ఆసక్తిగల వారు వచ్చే జనవరి 5, 2026 (చివరి తేదీ)లోగా సమర్పించాలని, గెలుపొందిన వారి వివరాలు సంక్రాంతి పండుగ రోజున తెలియజేయడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50,000/-, రెండవ బహుమతి రూ.30,000/-, మూడవ బహుమతి రూ.20,000/%-%, 10 కన్సాలేషన్ బహుమతులు అందజేయడం తో పాటు 2 రోజులు ఉచితంగా హరిత హోటల్స్ లో బస సదుపాయము కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, డిఆర్డీఓ, డిఎంఎచ్ఓ, రవాణా, విద్యుత్, డివైఎస్ఓ, అగ్నిమాపక, ట్రాన్స్ పోర్ట్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ అభ్యర్థి తన అనుచరులతో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన....

**-రీకౌంటింగ్ చేయాలని డిమాండ్**

**-అప్పటివరకు సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేయాలి**



నర్సాపూర్ జి ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న దృశ్యం




ఎంపీడీవో పుష్పలతకు వెంటనే రికౌంటింగ్ నిర్వహించాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి): డిసెంబర్ 19 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ, గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి అనూష బాయి, మద్దతుదారులు, నాయకులతో కలిసి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల కౌంటింగ్లో గందరగోళం జరిగినట్లు మంగళవారం ఎంపీడీవో పుష్పలత, కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి రీకౌంటింగ్ జరపాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. అప్పటివరకు త్వరలో జరగబోయే సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని నిలివేయాలని కోరారు. లేనిచో గ్రామంలో జరిగే పర్యవసానాలకు బాధ్యులు మీరే అవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రమాదేవి, నాయకులు గాదె వార్ విలాస్, దీక్షిత్ పటేల్ , మద్దతు దారులు తదితరులు ఉన్నారు.

# నిర్మల్ జిల్లాలోనే అత్యధిక మెజార్టీ సాధించి రికార్డు బ్రేక్ చేసిన గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి......

**14 వార్డు మెంబర్లు కాంగ్రెస్ గెలుపు......**

**నర్సాపూర్ జి గ్రామపంచాయతీ పాలక పక్షాన్ని ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి.....**



రికార్డు స్థాయిలో మెజార్టీ సాధించి నర్సాపూర్ జి సర్పంచ్ గా ఎన్నికైన గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి ని అర్లి సర్పంచ్ మురళిని ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 19 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మేజర్ గ్రామ పంచాయతీ లో గండం ఇంద్రకరణ్ రెడ్డి సర్పంచ్ గా 2278 రికార్డు స్థాయిలో మెజార్టీ సాధించి 14 వార్డు మేభార్ల ను కాంగ్రెస్ పార్టీ నుండి వన్ సైడ్ గెలిపించకొని జిల్లలోనే రికార్డ్ బ్రేక్ చేసి సర్పంచ్ గా ఎన్నికైనటువంటి సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని కలవడం జరిగింది మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, నర్సాపూర్ జి అర్లి సర్పంచ్ మురళి, నీ వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించడం జరిగింది మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికైన సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేయాలనీ అన్నారు,

వారికీ శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, మాజీ ఎంపీపీ కొంద్రు రేఖ రమేష్, పాపెన్ రాజేశ్వర్, అజీమ్, ఉ మామహేశ్వర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

# నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



బైంసా మండలంలోని కుంభీ సర్పంచు వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



బాసర మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ను ఘనంగా సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



దొడర్న్ పాలక పక్షాన్ని ఘనంగా సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి,

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 19 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లోనీ ముధోల్ బైంసా కుంటాల, తానూర్, కుబీర్, లోకేశ్వరం మండలలోని అన్ని గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులలు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికైన సర్పంచ్లు వార్డు మెంబర్ లు గ్రామ పంచాయతీల అభివృద్ధి కి నిరంతరం కృషి చేయాలనీ అన్నారు, వారికీ శుభాకాంక్షలు తెలియచేసారు

# నూతన సర్పంచులు నిస్వార్థంగా పనిచేయాలి



ఊరుకొండ:అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేయాలని.. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అంకితభావంతో పని చేయాలని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట నూతన సర్పంచ్ గా గెలుపొందిన ఎండి.రషీద్, డిప్యూటీ సర్పంచ్ రేపని శ్రీనివాసులును జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గుప్తా, జంగారెడ్డి, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, నాగోజి, అజార్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: త్వరలో డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కరిస్తానని ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఈదులగూడెం శివారులో ఉన్న డంపింగ్ యార్డును సందర్శించారు. డంపింగ్ యార్డ్ గత కొన్ని సంవత్సరాలుగా చెత్త పేరుకొని పోయి, దాని ద్వారా చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు, డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైకిల్ చేసి చెత్తను అక్కడి నుంచి తొలగించేందుకు ప్రైవేట్ కంపెనీ వారితో చర్చించినట్లు తెలిపారు. త్వరలో ఇక్కడ నుంచి చెత్తను తొలగించి పట్టణ ప్రజలకు, చుట్టూ పక్కన గ్రామాల ప్రజలకు డంపింగ్ యార్డు సమస్యని పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. మున్సిపల్ డి ఈ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,పర్యావరణ ఇంజనీర్ శ్వేత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

## బీజేపీ వార్డు మెంబర్ బీఆర్ఎస్ లో చేరిక

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఉప సర్పంచ్

## రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ కి డిపాజిట్లు గల్లంతు చేస్తాం





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నెరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పవార్ విజయ్ ఉప సర్పంచ్ గా గెలుపొంది బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా బీజేపీ నాయకులు, లింగట్ల వార్డు మెంబర్ సంతోష్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి చేసే పార్టీలో ఉంటే అభివృద్ధిలో భాగమవుతారని, గ్రామ సమస్యలపై పోరాడాలని గ్రామానికి ఏ అవసరం ఉన్న ఒక అన్నలా నెరడిగొండలో మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ చైర్మన్ కిషోర్ తదితరులు ఉన్నారు

# అధైర్య పడవద్దు.. అండగా ఉంటా : ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఎన్నికల్లో ఓటమి తాత్కాలిక మేనని, అధైర్యపడకుండా ప్రజల కోసం పని చేయాలని అని ఇటీవలే ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులతో మాట్లాడిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులను ఆడే గజేందర్ కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి తాత్కాలికమేనని, అధైర్యపడకుండా ప్రజల కోసం పని చేస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారం, ఇస్పూర్, బుద్దికొండ బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామ పంచాయతీ ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులతో సమావేశమై ధైర్యం చెప్పారు.

గ్రామాభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# జైనథ్ మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించడం మాజీ మంత్రి. జోగు రామన్న





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇటివల పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జోగురామన్న పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జైనథ్ మండలం మంగుర్ల గ్రామంలోని రైతు రుక్మారెడ్డి తనువు చాలించగా... కుటుంబ సభ్యులను కలిసి మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పారు. కౌటా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిట్యాల ఆశన్న మాతృమూర్తి భూమాబాయ్,

అదే గ్రామానికి చెందిన కార్యకర్త గిరిజ దావ్ అన్న ఇటివల మృతి చెందడంతో ఇరు కుటుంబాలను పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని పరామర్శించారు.

# జిల్లాలో మూడు విడతల గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

## ప్రజల సహకారం - పోలీసుల కర్తవ్యనిష్ఠే విజయానికి కారణం : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజల సహకారం, వివిధ శాఖల అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో చేసిన సేవలే ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఎన్నికల భద్రత దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం సుమారు 900 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది విడతలవారీగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 12 చెక్‌పోస్టుల వద్ద వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో, ప్రత్యేక నిఘా కొనసాగించామని తెలిపారు. ఈ తనిఖీల్లో రూ. 14,67,700 నగదు, రూ. 7 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకుని, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి పలు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 151 కేసుల్లో ౹201 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో చలి, పగలు - రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలియ జేశారు.



# ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడమే బీజేపీ లక్ష్యం



ఆలేరు రూరల్ :అమృత్ తెలంగాణ: 2025 ఉపాధి హామీ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ చట్ట సవరణ కాపీలు దగ్ధం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఆలేరు పట్టణంలో చట్ట సవరణ కాపీలను శుక్రవారం నాడు దగ్ధం చేయడం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడం కోసం అనేక కుతంత్రాలను పన్నుతోందని 2005లో కమ్యూనిస్టు పార్టీల పోరాటాల ఫలితంగా పేదలకు పనైనా చూపండి కూడైనా పెట్టండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనల ప్రతిఫలంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చారని అన్నారు. ఈ పథకం ద్వారా దేశంలోఅనేక ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే కార్మికులు తమ స్వస్థలంలోనే ఎంతోకొంత పని వెసులుబాటు కలిగి కలో గంజో తాగే పరిస్థితి వచ్చిందని చట్టంలో సంవత్సరానికి 100 రోజులు పని కల్పించాలని ఉన్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుండి 50 నుండి 60 రోజులు మాత్రమే పని కల్పించింది. అంతేకాకుండా పాత చట్టంలో యంత్రాల ద్వారా పనిచేసే విధానం 10 శాతానికి మించొద్దని ఉన్నప్పటికీ ప్రస్తుతం దాన్ని 60 శాతానికి పెంచడం అంటే పేద ప్రజల నోటి కాడ బుక్క గుంజుకోవడమే అవుతుందని యంత్రాలతో పని చేయించే అవకాశం ఉన్నప్పుడు పేదలకు పని ఎలా దొరుకుతుందని వారు ప్రశ్నించారు. గత 2025 చట్టంలో ఉపాధి హామీ వెచ్చించే ఖర్చులో 10% రాష్ట్ర వాటా 90% కేంద్రం వాటా భరించాలని ఉన్నప్పటికీ నూతనంగా తీసుకువచ్చిన చట్టంలో రాష్ట్రం 40% వాటా కేంద్ర ప్రభుత్వం 60% వాటాగా నిర్ణయించడం వలన రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లి పేదలకు పని కల్పించే పరిస్థితి లేకుండా పోతాయని ఈ భారాన్ని మోయలేవు అని రాష్ట్ర ప్రభుత్వాలు కరాకండిగా చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ఈ చట్టా సవరణ చేసింది. ఈ చెట్టు సవరణపై పార్లమెంటరీ స్థాయి కమిటీ నియమించి చర్చించాలని ప్రతిపక్షాలు కోరినప్పటికీ నియంతృత్వ పద్ధతిలో ఈ చట్ట సవరణ చేశారని అన్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఈ పథకాన్ని గాడ్సే వారసులైన బిజెపి పాలకులు మార్చడంలో ఆశ్చర్యం లేదు కానీ ఆ పథకం యొక్క స్ఫూర్తి దెబ్బ తినే విధంగా పేదల కడుపు కొడితే రానున్న రోజుల్లో ఉపాధి హామీ ద్వారా లబ్ధి పొందిన కోట్లాది కుటుంబాలు బిజెపి పాలకులకు తగిన బుద్ధి చెప్తాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్,మోరిగాడి చంద్రశేఖర్,వడ్డేమాన్ బాలరాజు,సూద గాని సత్య రాజయ్య,తాళ్లపల్లి గణేష్,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,యాసారపు ప్రసాద్,బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,కారే రాజు,బర్ల సిద్ధులు,ఎండి ఖలీల్,ఎండి అఖిల్ ఘనగాని రాజు,మొరిగారి అంజయ్య మొరిగాడి అశోక్, మద్దె బోయిన ఉప్పలయ్య, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామ పంచాయతీలో సత్తా చాటిన "కట్ట"



ఆలేరు :అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లా లో మేజర్ గ్రామ పంచాయతీ బీబీనగర్ మండల కేంద్రం తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు సభ్యునిగా భరిలో నిలిచిన కట్టా వినోద్ అత్యధిక మెజారిటీ సాధించి సత్తా చాటారు. మొత్తం పద్నాల్గు వార్డులకు జరిగిన ఎన్నికల్లో అన్నీ వార్డుల కంటే అధికంగా సమీప బి ఆర్ ఎస్ అభ్యర్థి పై 243 ఓట్ల ఆధిక్యం తో గెలుపొంది రికార్డు సృష్టించారు. 351 ఓట్లు వినోద్ కు వచ్చాయి.పోలైన ఓట్లలో81.4 అధిక అత్యధిక శాతం ఓట్లు వచ్చాయి. తన ప్రత్యర్థికి 18.6 శాతంతో కేవలం 81 ఓట్లు మాత్రమే వచ్చాయి. యూత్ కాంగ్రెస్ నాయకునిగా యువతకు అనునిత్యం అందుబాటులో ఉంటూ అసాధారణ విజయాన్ని

వినోద్ తన సొంతం చేసుకున్నాడు.సొంత మండలంలో అన్ని గ్రామాల వార్డ్ మెంబర్ల కంటే ఈ తరహా రికార్డు సృష్టించిన వారిలో వినోద్ ప్రథముడు ఈ యువ నాయకుని విజయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కిసాన్ మేళా, రైతు - శాస్త్రవేత్త చర్చగోష్టికి ఆహ్వానం



భువనగిరి :అమృత్ తెలంగాణ: కిసాన్ మేళా, రైతు శాస్త్రవేత్త చర్చ గోష్టి కార్యక్రమాన్ని జనగాం జిల్లాలోని రఘునాథపురం మండలం నిడిగొండ గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి శ్రీలత తెలిపారు. శుక్రవారం ఆమె నవతెలంగాణ తో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో కేంద్రీయ ప్రత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్టులో భాగంగా జనగాం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో, డిసెంబర్ 23,2025 న ఉదయం 10 గంటల నుండి అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానంపై కిసాన్ మేళ, రైతు- శాస్త్రవేత్త చర్చగోష్టి కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగాం జిల్లా కలెక్టర్ హాజరుకానున్నట్లు తెలిపారు. విత్తన, పెస్టిసైడ్స్ , యాంత్రికరణ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ సంబంద ఉత్పత్తుల పైన వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రైవేట్ కంపనీలు స్టాల్స్ ఏర్పాట్లు చేస్తారని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ, మత్స శాఖ అధికారులు, పిజెటిఏయు శాస్త్రవేత్తలు హాజరవుతారని తెలిపారు. యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లా రైతులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


# మరో వివాదంలో రాజన్న ఆలయ ఈవో

వేములవాడ : అమృత్ తెలంగాణ: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరోసారి వివాదాల కుదుపులో చిక్కుకుంది. ఆలయ ఈవో రమాదేవి వ్యవహార శైలిపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈవో తీరుతో పని చేయలేకపోతున్నామని ఆవేదన చెందిన ఆలయ ఉద్యోగులు, శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆశ్రయించారు. విధి నిర్వహణ పేరుతో ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారని, నిర్ణీత సమయానికి మించి పని చేయిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆలయ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు మండిపడ్డారు. ఉద్యోగులు – సిబ్బందిని పరస్పరం చీల్చేలా ఈవో వ్యవహారం సాగుతోందని, ఆమె తీరుతో ఆలయంలో పని వాతావరణం పూర్తిగా విషమంగా మారిందని ఎమ్మెల్యే ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ఒత్తిడితో మానసికంగా కుంగిపోతున్నామ ని, ప్రశ్నించే వారిపై వివక్ష చూపుతున్నారని ఉద్యోగులు తీవ్రంగా ఆరోపించారు. ఈ పరిస్థితులు కొనసాగితే ఆలయ పరిపాలన పూర్తిగా కుదేలయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఉద్యోగుల విన్నపాలను శ్రద్ధగా విన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు నాలుగు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇప్పటికే పలు వివాదాలతో వార్తల్లో నిలుస్తున్న రాజన్న ఆలయ పాలన మరోసారి ఉద్యోగుల ఆగ్రహానికి కేంద్రంగా మారడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. దేవస్థాన ప్రతిష్ఠకు భంగం కలిగించే ఈ తరహా వివాదాలపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# చింతగూడలో పిచ్చి కుక్కల స్వైర విహారం..



జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని చింతగూడ గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారం చేసి ముగ్గురుపై దాడి చేసి తీవ్ర గాయాలు చేశాయి. శుక్రవారం గ్రామంలోని కొందుకూరి మల్లవ్వ మునేసుల లక్ష్మీరాజం గుడిసెల పోసు, లను విచక్షణారహితంగా కొరకడంతో, వారిని స్థానికులు 108 వాహనంలో చికిత్స కోసం లక్షెట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముందుగానే నూతన తాజా మాజీ సర్పంచ్, సుతారి సుమలత సంఘటన స్థలానికి వెళ్లి, గాయాల పాలైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు వారిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పిచ్చికుక్కలు లేకుండా చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం కుక్కలు కరిచిన ముగ్గురు వ్యక్తుల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో పిచ్చి కుక్కలు లేకుండా చూడాలని గ్రామస్తులు నూతన సర్పంచిని కోరారు.

# నూతన సర్పంచ్, వార్డు మెంబర్ కు సన్మానం

చిన్నకోడూరు : అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన చిన్నకోడూరులోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, వార్డు మెంబర్ గుండు భాస్కర్ ను సంఘం తరఫున సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ.. మనమందరం ఒక కుటుంబంలా ఉండి మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షుడు గుడిసె లక్ష్మయ్య,మహిళా అధ్యక్షురాలు పంపరి వినోద, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పంపరి కనకయ్య ,రిటైర్ టీచర్ లక్ష్మయ్య డైరక్టర్లు,గంగపుత్ర సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు కాపాడాలి



చిన్నకోడూరు :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం చిన్నకోడూరు తాహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ పై అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైతే తిరిగి స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్లు సలీం, అబ్దుల్ రహేమాన్, ఆర్ఐ మల్లికార్జున్, జి పి ఓ లు పాల్గొన్నారు.


# అప్పుడు ట్రాక్టర్ డ్రైవర్.. ఇప్పుడు సర్పంచ్

మునిపల్లి : అమృత్ తెలంగాణ: అతడు ఒక సామాన్య పారిశుధ్య కార్మికుడు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ ను నడుపుతూ అదే గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా ఎంపికై ఔరా అనిపించుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామం రాజకీయాలకు కేంద్ర బిందువు. దశాబ్దాల నుండి ఏ పార్టీకైనా ప్రధాన పట్టుకొమ్మల్లాంటి ప్రణాళికలు ఇక్కడి నుండే జరుగుతాయి. గ్రామంలో ఎంతో పేరు మోసిన నిష్ణాతులైన రాజకీయ అనుభవం, చతురత కలిగిన నేతలు ఉన్నారు. అయితే ఆ గ్రామానికి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ రావడంతో ఓ ట్రాక్టర్ డ్రైవర్ కు సర్పంచ్ గా ఎన్నికయ్యే అవకాశం లభించింది. గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న గజ్జాడ రాములు కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచి 723 ఓట్లు సాధించి విజయ బావుటా ఎగురవేశారు. సమీప భారాస అభ్యర్థికి 608 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి రాములు కు 723 ఓట్లు వచ్చాయి. ఇరు పార్టీల్లో ప్రధాన కీలక భూమిక పోషించే గ్రామంలో ఒక




సామాన్యుడు గ్రామ ప్రథమ పౌరుడిగా ఎంపిక కావడం ఆసక్తికరంగా నిలిచింది.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హాట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్థనగ్న– నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జోడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!


టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో



ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

## 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.






# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com